శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరుతున్నాయంటే వాలంటీర్లే కీలకం



**ముత్తుకూరు, జూలై15 ,ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయంటే వాలంటీర్లే కీలకమని వ్యవసాయశాఖామంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఎంపీడివో కార్యాలయ ఆవరణం నందు 1వ సచివాలయం సంబంధించి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర చరిత్రలోనే సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చి అన్ని రాష్ట్రాలు ముఖ్యమంత్రిని ఆదర్శంగా తీసుకుని తమ రాష్ట్రాల్లో కూడా ఈ వ్యవస్థను తీసుకుని వచ్చి ప్రజలతో మమేకమైయ్యేందుకు కొన్ని రాష్ట్రాల్లో ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. చంద్రబాబునాయుడు హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు ఇవ్వకుండా ఎవరైతే పచ్చచొక్కా తొడుక్కును ఉంటారో వారికి ఆ సంక్షేమ పథకాలు ఇచ్చిన ధాఖాలు ఉన్నాయన్నారు. అదే ఈ ప్రభుత్వ హయాంలో అర్హులైన అందరికీ వాలంటీర్లను వారి ఇంటికి పంపించి డేటాను సేకరించి అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం వైసీపీ అన్నారు. అదే విధంగా రైతులకు సంబంధించి చుక్కల భూముల సమస్య పరిష్కరించడంతో రైతుల కళ్లలో ఆనందం చూస్తున్నామన్నారు. గడపడగడకి మన ప్రభుత్వం కార్యక్రమం సర్వేపల్లి నియోజకవర్గంలో పూర్తి చేయడం జరిగిందని, ఆ కార్యక్రమాలు ప్రజల నుంచి వినతులు వచ్చాయని వాటిలో 95శాతం పరిష్కరించామని, మిగిలిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశామన్నారు. వాలంటీర్లు వారి పనితీరుపై పవన్‌కళ్యాణ్ విమర్శలు అర్ధరహితంగా ఉన్నాయని చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ తోడుదొంగలన్నారు. చంద్రబాబు, కరువు కవలపిల్లలని ఆయపఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వంపై బురద చల్లేందుకు ఎన్ని జిమ్మిక్కులు చేసినా సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రజలు, రాష్ట్ర ప్రజల అండదండలు సీఎం జగన్మోహన్‌రెడ్డికిపూర్తిగా ఉన్నాయన్నారు. సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు వారింటిలో ఒక బిడ్డగా నన్ను చూస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో 11రకాల సరిఫికెట్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. పిల్లలకు ఆధార్‌కార్డులు, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, మ్యారేజీ, సర్టిఫికెట్లు తదితర 11రకాల సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ 175/175 స్థానాలు కైవశం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ గండవరపు సుగుణ, సర్పంచ్ లక్ష్మి, నాయకులు కాకుటూరు లక్ష్మణ్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ద్వారా సమస్యలకు పరిష్కారం



**నెల్లూరు అర్బన్, జూలై 15, ప్రభాతవార్త** కొండ్లపూడి, పొట్టేపాలెం గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు. తొలుత పొట్టేపాలెం గ్రామంలో రూ.45 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్లు, సైడు కాలువలను ప్రారంభించారు. అదే విధంగా పొట్టేపాలెం గ్రామంలో నూతనంగా రూ.20లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. 11 రకాల సర్టిఫికేట్లను ఉచితంగా అందిస్తుందని తెలిపారు. గ్రామప్రజలందరూ అధికారులకు సహకరించి, మీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించుకోవాల్సిందిగా కోరారు. అనంతరం లబ్దిదారులకు వివిధ రకాల సర్టిపికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండ్రెడ్డి రంగారెడ్డి, నెల్లూరు రూరల్ జేసీఎస్ చేవిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీడీఓ, తహాశీల్దార్, మండల అధికారులు, సచివాలయం కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, గృహసారధులు, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రయాణికులు సంతృప్తి చెందేలా ఆర్టీసి పనితీరు వుండాలి



**కావలి, జులై 15 ప్రభాతవార్త** ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పిస్తూ వారు సంతృప్తి చెందేలా ఆర్టీసి పనితీరు వుండాలని ఆర్టీసి జిల్లా ప్రజా రవాణా అధికారి పి.వెంకట శేషయ్య అధికారులను ఆదేశించారు. కావలి ఆర్టీసి డిపోలో శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. కావలి ఆర్టీసి డిపోలోని గ్యారేజి, ట్రాఫిక్ సెక్షన్, సరుకు రవాణా విభాగాలను తనిఖీ చేశారు. పలు సూచనలు అందజేశారు. డిపో ఆవరణలో మొక్కలు నాటారు. ఇంధన పొదుపు సాధించిన డ్రైవర్లకు నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభమైందన్నారు. కావలి ఆర్టీసి డిపో పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు ఉచిత, రాయితీ బస్సు పాసులను అందజేయాలన్నారు. ప్రయాణికుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు అందకూడదన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్టీసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ కె.వి.ఆర్.బాబు, మెకానికల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్.కె.ఖాదర్‌మొహిద్దీన్, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డాకారపు రవిప్రకాష్, ఆర్టీసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన కమీషనర్



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 15, ప్రభాతవార్త** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 8/1, 8/2 ముకుందాపురం, సీఆర్‌పీ డొంక వార్డు సచివాలయాలను కమీషనర్ వికాస్ మర్మత్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాల్లోని ఇన్స్పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిష్టరు, స్పందన రిజిష్టర్లతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. జగనన్న సురక్ష కార్యక్రమ ఏర్పాట్లను అన్ని సచివాలయాల్లో ప్రణాళికబద్దంగా నిర్వహించాలని, జగనన్న సురక్ష పథకం పారదర్శకంగా అందరికి చేరువయ్యేలా సచివాలయం సెక్రటరీలు కృషి చేయాలని కమీషనర్ సూచించారు. సచివాలయంలో పెండింగ్‌లో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయాల కార్యదర్శులకు కమీషనర్ సూచించారు. ఎస్‌డీజీ సర్వే, భూ హక్కు, సర్వే, ఏపీసేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని తెలిపారు. అదే విధంగా స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు-నేడు పనుల పురోగతి, ఆస్తి పన్ను, యూజర్ ఛార్జీల వసూళ్లను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్దత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోగా అందుకోవాలని సూచించారు. జగనన్న కాలనీ లేఅవట్లు నిర్మాణం పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్యదర్శులను కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రామలింగేశ్వరస్వామి ఆరాధన

**చేజర్ల, జులై15ప్రభాతవార్త:** చేజర్ల మండలం ఎన్‌వికండ్రిక సమీపంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో 15వ ఆరాధన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. కొన్ని సంవత్సరాల క్రితం ఆదూరుపల్లిలోని వెంకయ్యస్వామి ఆశ్రమంలో పీఠాధిపతిగా ఉన్న లింగేశ్వరస్వామి 42రోజులపాటు జీవసమాధి చేశారు. అనంతరం ఎన్‌డికండ్రిక సమీపంలో ఓ ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి అందులోనే నిర్యాణమయ్యాడు. మండలంలోని పలు గ్రామాల్లో లింగేశ్వరస్వామి భక్తులున్నారు. శనివారం ఆరాధన వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచి పూజాదికార్యక్రమాలు , అన్నదానాలు, భజనలు , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# దేశానికి దిక్సూచి ఆంధ్ర రాష్ట్రం



**వెంకటాచలం జూలై 15 ప్రభాతవార్త** భారతదేశంలో 29 రాష్ట్రాల్లో ఎక్కడ కూడ మన రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమా పథకాలు లేవుని ఇంటి వద్దకే పెన్షన్ రేషన్ నేరుగా ఇంటి వద్ద నుంచి పరిపాలన సాగిస్తూన్న దేశానికి దిక్సూచిలా మారిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పునరుద్ఘాటించారు. వెంకటాచలం, నిడిగుంటపాళెంలో శనివారం జరిగిన జగనన్న సురక్ష, రైతు భరోసా కేంద్రాలను జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి కాకాణి మాట్లడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హత కల్గిన ప్రతి పేదవాడికి పథకాలు నేరుగా నగదును జమ చేస్తేన్నామన్నారు. పేదవాడికి ఒక్క పథకం కూడ దూరంగా కాకుడదని మంత్రి అదికారులకు తెలిపారు. చుక్కల భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి రైతులు గుండెల్లో చిరస్థాయిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలరోజులు పాటు నిర్వహించి 15 వేలు జగనన్న సురక్ష శిబిరాలను 2.65.లక్షల మంది వాలీంటర్లు 1.50.లక్షల మందిసచివాలయ ఉద్యోగులు 3 వేల మంది మండల స్థాయి అదికారులు పాల్గోన్ని 11 రకాలు సేవలను ఉచితంగా ప్రజలకు అందజేయటం జరుగుతుందన్నారు. ప్రతి గడప వెళ్లీ ప్రజలకు అవసరమైన పథకాలు దరాఖస్తు చేసుకోని జగనన్న సురక్ష కార్యక్రములో నేరుగా దరాఖస్తున్న లబ్దిదారులకు అందజేశామన్నారు. 300 ఎకరాలు నిడిటుంటపాళెంలో రైతులకు శాశ్వత పరిష్కారం చూపమన్నారు. జిల్లా వ్యవసాయశాఖ అదికారి సుదకార్‌రాజు, ఏపిఎంఐపి శ్రీనివాసులు ఉద్యాన శాఖదికారి సుబ్బరెడ్డి, ఎంపిపి మందా కవిత, ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి, జిల్లా వైసిపి అదికార ప్రతినిది మండల వెంకటశేషయ్య, వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి కాటంరెడి శ్రీధర్‌రెడ్డి, విజయకుమార్‌రెడ్డి పాల్గోన్నారు.

## ఎన్‌సీఓఆర్డీ సమన్వయ సమావేశం నిర్వహించిన ఎస్పీ



**నెల్లూరు క్రైమ్, జూలై 15, ప్రభాతవార్త** వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాస్థాయి ఎన్‌సీఓఆర్డీ కమిటీ సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి నిర్వహించారు. కమిటీ సభ్యులు స్కూల్, కళాశాలలు, తదితర పిల్లల బోధనశాలలో అవగాహన కల్పించాలని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ హరినారాయణన్ ఆదేశాలు జారీ చేశారు. అసాంఘిక శక్తుల వల్ల యువత, తల్లిదండ్రులు, పిల్లలయొక్క ఆశయాలను, జీవితాలను నాశనం చేసుకోకుండా తగు చర్యలు తీసుకొని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా జిల్లాకు మాదక ద్రవ్య రహిత జిల్లా సాధనే లక్ష్యంగా ప్రణాళిక బద్దంగా పటిష్ట ప్రణాళికలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో గంజాయి రవాణా చేసినా, విక్రయించినా, సేవిస్తున్న వారిపై నిఘా పెంచి పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని, గంజాయి మొక్కల రకాలు, వాటి ఫొటోలు, సేవించే వారి లక్షణాలను ఆయా శాఖల అధికారులు కింద స్థాయి సిబ్బందికి, విద్యార్థులకు, ప్రజలకు అవగాహణ కల్పించాలన్నారు. 14500 అనే టోల్‌ఫ్రీ నెంబరు బస్సులు, విద్యా సంస్థలు, మాల్స్, గోడలపై ప్రదర్శించాలన్నారు. హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయలని సూచించారు. తదుపరి అడిషనల్ ఎస్పీ హిమవతి మాట్లాడుతూ గంజాయి విక్రయ, అక్రమ రవాణాను చేధించి కేసుల నమోదు, ముద్దాయిలను అరెస్టు, స్వాధీనం చేసుకున్న వివరాలు, అరికట్టేందుకు చేపడుతున్న ప్రణాళికలను పీపీటీ ద్వారా వివరించారు. జిల్లా వ్యాప్తంగా కూడలి ప్రాంతాలలో హోర్డింగ్స్, ఫ్లెక్సీలు ఏర్పాటు, స్కూల్స్, కళాశాలల్లో 183 డ్రగ్ అబ్యూజ్ ప్రివెన్షన్ కమిటీలు ఏర్పాటు చేసి 391 విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎన్‌సీఓఆర్డీ కమిటీ స్టేక్ హోల్డర్స్ మాట్లాడుతూ వారివారి సలహాలు, సూచనలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్ల ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, అడిషనల్ ఎస్పీ హిమవతి, డీఎంహెచ్ఓ, జిల్లా ఎస్పీ వెల్ఫేర్, డీఈఓ, టెర్రిటోరియల్ ఫారెస్ట్ ఆఫీసర్, సబ్ కలెక్టర్, కందుకూరు, జేడీ అగ్రికల్చర్, జాయింట్ కమీషనర్, కమర్షియల్ ట్యాక్స్, ఇండియన్ కోస్ట్ గార్డ్ కమాండెంట్, ఆర్డీఓ, కేపీ పోర్ట్ సీఈఓ, ఇంటలిజెన్స్ అధికారులు, జిల్లా సెబ్ అధికారులు, సబ్ డివిజన్, సర్కిల్ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గృహనిర్మాణ ప్రగతిపై సమీక్షించిన శివప్రసాద్, వికాస్ మర్మత్



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 15, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా పరిధిలోని అన్ని లే అవుట్లలోని జగనన్న కాలనీల నిర్మాణాలపై సమీక్షా సమావేశాన్ని నగర పాలక సంస్థ కార్యాలయంలోని ఏపీజేఅబ్దుల్ కలాం సమావేశ మందిరంలో శనివారం నిర్వహించారు. సమావేశంలో నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్‌తో కలిసి ఏపీ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.శివప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న కాలనీ లేఅవుట్లలో అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర వసతులు కల్పించేందుకు అదనపు కార్మికులతో నిర్మాణ పనులు చేపట్టాలని కాంట్రాక్టర్స్, సంబంధిత అధికారులను ఆదేశించారు. వందశాతం నిర్మాణ పనులు పూర్తయిన గృహాలను వెంటనే లబ్దిదారులకు అందజేయాలని సూచించారు. రూఫ్ నిర్మాణం పూర్తయిన గృహాలకు స్వయం సహాయక గ్రూపుల ద్వారా రుణాన్ని వడ్డీ లేకుండా అందించనున్నామని, ఆ మొత్తంలో ఫినిషింగ్ పనులను పూర్తి చేసి గృహాలను లబ్దిదారులకు అందిస్తామని తెలిపారు. లోన్ తీసుకునేందుకు అర్హులైన లబ్దిదారులకు రుణాలు మంజూరు సులభతరం చేయాలని సూచించారు. రుణాల మంజూరులో తలెత్తే వివిధ సందేహాలను నివృత్తి చేసి లోన్ అందేందుకు మెప్మావిభాగం పూర్తిగా సహకరించాలని సూచించారు. లోన్ పక్రియ పూర్తయ్యే వరకు లబ్దిదారులను, బ్యాంకర్లతో అనుసంధానించి రుణాలు మంజూరు అయ్యేలా పర్యవేక్షించాలని కమీషనర్, జాయింట్ మేనేజింగ్ డైరక్టర్‌లు అధికారులను ఆదేశించారు. స్థానిక వెంకటేశ్వరపురంలోని జగనన్న కాలనీ లేఅవుట్ నిర్మాణ పనుల ప్రగతిని వారు అధికారులతో కలిసి ప్రత్యేక్షంగా పరిశీలించారు. విద్యుత్, వీధి దీపాలు, సీసీ కెమెరాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డు మార్గాలు వంటి మౌలిక సదుపాయాలను కల్పించి లబ్దిదారులకు గృహాలను కేటాయించనున్నామని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని కావలి, కందుకూరు, ఆత్మకూరు, బుచ్చి హౌసింగ్ కార్పొరేషన్ ఈఈ, డీఈ, ఏఈలు, కాంట్రాక్టర్లు, నగర పాలక సంస్థ అధికారులు, సచివాలయం అమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మాలకొండ ఆదాయం రూ.9.2లక్షలు

**వలేటివారిపాలెం జూలై 15, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం 5వేల మందికి పైగా భక్తులు దర్శించు కున్నారు. తద్వారా సా వ్యామివారికి రూ.9,22,085లమేర ఆదాయం సమకూరింది.

ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ భక్తులకు తీర్ధప్రసాదాలు అ ందచేశారు. స్వామివారి దర్శనము. కళ్యాణమండపం, లడ్డూ కౌంటర్, స్నానాల ఘట్టం, శివాలయం, అమ్మవారిఆలయం అన్నదానకళ్యాణమండపం తదితర ప్రాంతాల వద్ద భక్తులుకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. ఆలయ నిర్వహణను ఏసీ కె.బి.శ్రీనివాసరావు పర్యవేక్షించగా, శాంతి భద్రతలను డీఎస్పీ రామచంద్రన్ నేతృత్వంలో స్థానిక ఎస్సై మహేంద్రనాయక్ పర్యవేక్షించారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.8,900లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.21,080లు, వివాహాల నిర్వహణ వలన రూ.34,000లు, తలనీలాలుటిక్కెట్లు వలన రూ.41,350లు, వాహనపూజల వలన రూ.5,700లు, ప్రత్యేకదర్శనం రూ.2,21,900లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.1,140లు, రూముల అద్దెలు రూ.28,170లు, కవర్ల అమ్మకం వలన రూ.6,900లు, అన్నదానం నిమిత్తం రూ.3,81,464లు, లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,99,165లు విరాళాలు రూ.6,316లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు.

# రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి చెరువుల దిశ,దశ మారుస్తాం





**కందుకూరు, జూలై15, ప్రభాతవార్త** తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే పాడిపంటలు వృద్ధి కోసం సాగునీటి చెరువుల దిశ,దశ మారుస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రైతాంగానికి భరోసా ఇచ్చారు. శనివారం రాత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లాలో యువగళం పాదయాత్ర ముగించుకుని పాతప్రకాశం జిల్లాలోని కందుకూరు నియోజకవర్గానికి వచ్చారు. అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని లింగసముద్రం మండలం రాళ్లపాడు రిజర్వాయర్ వద్ద టిడిపి ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో లోకేష్‌కు ప్రకాశం, నెల్లూరు జిల్లాల నేతలు అపూర్వ స్వాగతం పలికారు. లోకేష్ పాదయాత్రకు కందుకూరు నియోజకవర్గంలోని 5మండలాల నుంచి భారీగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. 5కిలో మీటర్ల మేర ఆ పరిసరాలు జనసమూహంతో కిటకిటలాడింది. భారీ కట్‌ఔట్లతో ఏర్పాటు చేసిన స్వాగత ధ్వారాలు, గజమాలలు, బాణాసంచా మోతలు, డప్పు శబ్ధాలతో యువనేతకు ఘనస్వాగతం పలికారు. ఆయనతో ఫోటోలు దిగేందుకు ఆ ప్రాంతానికి తరలి వచ్చిన మహిళలు, యువకులు, చిన్నారులు యగబడ్డారు.

కొత్తపేట నుంచి రాళ్లపాడు రిజర్వాయర్ ప్రాజెక్టు మీద రెండు కిలీమీటర్ల భారీ జనసంధోహంతో లోకేష్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా లింగసముద్రం మండలం పెంట్రాల వద్ద రైతులు లోకేష్‌ను కలిసారు. రిజర్వాయర్ ఎడమకాలువను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోగా కనీసం కాలువగేట్లు కూడా మరమ్మత్తు చేయలేదన్నారు. ప్రాజెక్టును నిర్లక్ష్యం చేస్తున్నారని వారు లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఏ పని చేసినా ఆ భారాన్ని రైతులపై మోపి ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. దీనిపై నారా లోకేష్ స్పందిస్తూ జగన్ సర్కార్ నిర్లక్షం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించిఉన్న అన్నమయ్య, పులిచెంతల, గుండ్లకమ్మ గేట్లు కొట్టుకుపోయాయని గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో సాగునీటి వనరులపై 68,294కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే చిన్ననీటి వనరుల అభివృద్ధి కోసం నీరు, ప్రగతి కింద 18,265కోట్లు వెచ్చించామన్నారు. రాళ్లపాడు ప్రాజెక్టు ఆధునీకరణ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేపడతామని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా కాలువల మరమ్మత్తులు, పూడికతీత పనులు చేపట్టి రైతుల కష్టాలు తీరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం జంపాలవారిపాలెం, వాకమల్లవారిపాలెం, లింగసముద్రంలో స్థానికులతో ఆయన మాట్లాడారు. తిరుమలశెట్టి కోటయ్య సెంటర్లో గ్రామస్తులను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. బలిజపాలెం ,ఎస్సీ కాలనీ, రామకృష్ణాపురం, వెంగళాపురంలో స్థానికులతో మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. పలువురు దళితులు లోకేష్‌ను కలిసి తమకు ఇచ్చిన పట్టలను స్థానిక శాసనసభ్యుడు మహీధర్‌రెడ్డి ఒత్తిడి చేసి రద్దు చేయించారని లోకేష్ ఎదుట వాపోయారు.

శనివారం రాత్రి వెంగళాపురం శివారు వద్ద విడిది కేంద్రంలో బసచేశారు. నారా లోకేష్ పాదయాత్రకు ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలు ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, ఇంటూరి రాజేష్, శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్, పార్టీ సీనియర్ నాయకులు గొట్టిపాటి రవికుమార్, దామచర్ల జనార్ధన్, నూకసాని బాలాజీ, ఎమ్.ఎమ్.కొండయ్య, మాజీ శాసనసభ్యులు పోతల రామారావు, బి.ఎన్ విజయకుమార్, దివి శివరాం, అశోక్‌రెడ్డి, ఆ పార్టీ నేతలు కోటపాటి జనార్ధన్‌రావు, మాజీ ఎంపీ మాల్యాద్రి, ఎరక్షన్‌బాబు తదితరులు హాజరైయ్యారు.

## ఎమ్మెల్యే సమక్షంలో వైసిపిలో చేరిన ఇస్కపాళెం ఎంపిటిసి



**బుచ్చి జులై 15 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని ఇస్కపాలెం పంచాయితీ తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంపిటిసి చౌటూరు మంజులమ్మ ఆమె భర్త చౌటూరు మోహన్ వారి కుటుంబసభ్యులతో పాటు తెలుగుదేశం పార్టీకి రాజీనామాచేసి కోడూరు మధుసూదన్‌రెడ్డి,కావలి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సమక్షంలో వైసిపి కండువాకప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు.పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని అన్నా రు.ఈకార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహామండలి సభ్యుల దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి ,డిసిఎంఎస్ చైర్మన్ వీరిచలపతిరావు, ఉన్నారు.

## రియల్టర్ కాటా శ్రీనివాసులురెడ్డి ధార్మిక సేవలు ప్రశంసనీయం



**కావలి, జులై 15 ప్రభాతవార్త** కావలి మాజీ ఎయంసి డైరెక్టర్, ప్రముఖ రియల్టర్ కాటా శ్రీనివాసులరెడ్డి ధార్మిక సేవలు, కావలి రెడ్‌క్రాస్ కేంద్రంలో కాంపోనెంట్ బ్లాక్ ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించడం ఎంతైనా అభినందనీయమని కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్, పలు సంస్థల గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవి కుమార్ తెలిపారు. కాటా శ్రీనివాసులరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక గుండెమ దుగుల వ్యాపార సముదాయంలో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శ్రీనివాసులరెడ్డిని రెడ్‌క్రాస్ బాధ్యులు దుశ్శాలువతో సత్కరించి పూలబొకె అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బెజవాడ మాట్లాడారు. జన్మదినానికి రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం ఎంతైనా అభినందనీయమన్నారు. రక్తదానం కంటే విలువైన బహుమతి లేదన్నారు. కాటా శ్రీనివాసులరెడ్డి పలు ధార్మిక సంస్థలకు విరాళాలు అందజేయడంతో పాటు రెడ్‌క్రాస్‌కు కూడా ఆర్థిక సహాయం అందజేశారన్నారు. ఎంతోమందికి ఆయన ఉపాధి కల్పిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్, రెడ్‌క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యుడు, కావలి రెడ్‌క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి, రెడ్‌క్రాస్ యోగా కేంద్రం బాధ్యుడు హరినారపరెడ్డి, పలు సేవా, సామాజిక సంస్థల ప్రతినిధులు, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖ హైకోర్టు న్యాయవాది, టిడిపి సీనియర్ నేత ముప్వల మరణం బాధాకరం



**కావలి, జులై 15 ప్రభాతవార్త** కావలి పట్టణానికి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ముప్వల వెంకట నారాయణ మరణం ఎంతో బాధాకరమని టిడిపి కావలి నియోజకవర్గ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలిలోని ముప్వల నివాసానికి శనివారం టిడిపి నేతలతో మాలేపాటి వెళ్లారు. ముప్వల పార్థీవదేహంపై టిడిపి జెండాని కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. నమ్మిన సిద్ధాంతాల కోసం న్యాయవాది వృత్తిలో, తెలుగుదేశం పార్టీలో చివరి వరకు పనిచేసిన మంచి వ్యక్తి నారాయణ అన్నారు. ఆయన మరణం ఆయా రంగాలకు తీరని లోటు అన్నారు. ఆయన వెంట మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరు శ్రీనివాసులు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్, టిడిపి సీనియర్ నేత జ్వాలా సుబ్రమణ్యం, పట్టణంలోని కాపు సోదరులు, ప్రముఖులు, న్యాయవాదులు పాల్గొని నివాళులర్పించారు. అశ్రునయాల మధ్య ముప్వల అంత్యక్రియలు ఘనంగా జరిగాయి. జమ్మలపాలెంలోని ఆయన పొలంలో అభిమానుల మధ్య అంత్యక్రియలు జరిగాయి.

## యువగళం పాదయాత్రలో చల్లా



**వింజమూరు,జులై15ప్రభాతవార్త:** వింజమూరు తెలుగుదేశంపార్టీ మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్ నారా లోకేష్ ప్రకాశం జిల్లాలో చేపట్టిన యువగళం పాదయాత్రలో పాల్గొని ఆయనతోపాటు అడుగులో అడుగువేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ పాదయాత్రకు జనం నీరాజనం పలుకుతున్నారని, అశేష జనం నడుము నారా లోకేష్ చుక్కల్లోచంద్రుడిలా ఆనందంగా తన పాదయాత్ర కొనసాగించారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం విజయబావుటా ఎగురవేస్తుందన్నారు. అందుకు సాక్ష్యం పాదయాత్రకు వచ్చిన అశేష జన సందోహమే నిదర్శనమన్నారు.

## ఇంటింటికి మోడి పాలన ప్రచార కార్యక్రమం

**వింజమూరు,జులై15ప్రభాతవార్త:**భారతీయ జనతాపార్టీ ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కదిరి వెంకటరంగారావ్ ఆధ్వర్యంలో వింజమూరు మండల బిజెపి అధ్యక్షుడు డేగా మధు అధ్యక్షతన ఇంటింటికి మోడి పాలన ప్రచార కార్యక్రమాన్ని బిజెపి నేతలు చేపట్టారు. శనివారం సాయంత్రం మండలంలోని చంద్రపడియ గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి తొమ్మిదేళ్ళ పాలనలో ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన నిధులు , అభివృద్ధి పథకాల కరపత్రాన్ని ప్రజలకు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచ చరిత్రలో ఆదర్శవంతంగా , గొప్ప దేశంగా నరేంద్రమోడి తీర్చిదిద్దారన్నారు. దేశాభివృద్ధికిఅవసరమైన ఎన్నో సంస్కరణలను తీసుకువచ్చిన ఘనత నరేంద్రమోడికే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు మెంటా రమేష్ ,లక్ష్మీనారాయణ, మండల సీనియర్ కార్యకర్త మీనమ్మ, మైనార్టీ మోర్చా అధ్యక్షులు బాషా, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్య కారణం వల్ల పార్టీని వీడుతున్నా: వసంతకుమార్‌రెడ్డి



**ముత్తుకూరు,జులై15,ప్రభాతవార్త** అనారోగ్యం కారణంగా వైసీపీ నుంచి బయటకు వెళ్తున్నానని నారికేలపల్లి వైసీపీ నేత కాటంరెడ్డి వసంతకుమార్‌రెడ్డి అన్నారు.శనివారం తన నివాసంవద్ద విలేకర్లతోమాట్లాడుతూ తమ సొంత గ్రామంలో తన ఎవరికీ ఏం చేయలేకపోతున్నానని.అనారోగ్యం తోడవడంతో ఎక్కడ తిరిగే పరిస్థితి లేకుండా పోయింద న్నారు.భవిష్యత్ కార్యచరణ కార్యకర్తలతో మాట్లాడి నిర్వణం తీసుకుంటానని ఆయన అన్నారు.ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లానన్నారు.

## నారాయణలో సామాన్యులకు అందుబాటులో ప్లాస్టిక్ సర్జరీ



**నెల్లూరు జూలై 15, ప్రభాతవార్త-వైద్యం** గతంలో ప్లాస్టిక్ సర్జరీ అనేది ధనవంతులకి మాత్రమే అందుబాటులో ఉండేదని, ప్రస్తుతం దానిని సామాన్యులకు అందించాలనే ఉద్దేశ్యంతో నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకొచ్చామని ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి హరిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నారాయణ ఆసుపత్రిలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ అత్యంత ఖరీదైన ప్లాస్టిక్ సర్జరీని ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు కూడా ఆ వైద్యాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ఇక్కడ ఒక ప్రత్యేక ప్లాస్టిక్ సర్జరీ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఆ విభాగపు డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో యాక్సిడెంట్ కేసులు, కరెంటు షాక్, కాలిన గాయాలకు, లైపోసక్షన్, రక్తనాళాలు, నరాలను అతికించే సర్జరీలు, చిన్న పిల్లల్లో పుట్టుకతో వచ్చే గ్రహణమొర్రి, గ్రహణశూల లాంటి సమస్యలను సర్జరీలను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. గతంలో ఇలాంటి సర్జరీలు హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు లాంటి మహానగరాలకే పరిమితమైన, లక్షలాది రూపాయలతో ఖర్చుతో కూడుకున్న వైద్యాన్ని నారాయణ ఆసుపత్రిలో ఎలాంటి ఖర్చు లేకుండా ఆరోగ్యశ్రీతో ఉచితంగా, అధునాతన పరికరాలతో నిష్ణాతులైన వైద్య బృందంతో పేదలకు ఈ ప్లాస్టిక్ సర్జరీ సేవలను అందిస్తున్నామన్నారు. కోట మండలానికి చెందిన శివయ్య అనే దినసరి కూలీ రంప తెంగి తమ ఆసుపత్రికి రావడం జరిగిందని, దానికంటే ముందు మరో ఆసుపత్రికి వారుపోగా కాలు తీసి వేయాలని చెప్పారన్నారని బాధితులు తెలిపారన్నారు. ఆ బాధితుడు నరాలు సైతం తెగి ఉన్న రక్తనాళాలు, కండరాలు, నరాలు, ఎడమకాలి ఎముకకి కూడా శస్త్రచికిత్స చేసి, ప్లాస్టిక్ సర్జరీ చేసి తొలగించాల్సిన కాలును సైతం తిరిగి అతికించి అతను మునుపటిలా నడిచేలా విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించామన్నారు. ఈ సమావేశంలో అనస్థీషియా నిపుణురాలు డాక్టర్ ప్రభావతి పాల్గొన్నారు.

## యువగళం ఒక ప్రభంజనం



**నెల్లూరు జూలై 15, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకి ఎన్ని అడ్డంకులు సృష్టించాలనుకున్నా ఈ జిల్లాలో ఒక ప్రభంజనంలా సాగిందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు పఠాన్ సాబిర్‌ఖాన్, చెముకుల కృష్ణచైతన్యలు కొనియాడారు. శనివారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో వారు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాబిర్‌ఖాన్, కృష్ణచైతన్యలు మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అడుగుపెట్టిన యువగళం పాదయాత్రను నెల్లూరు జిల్లాకు చెందిన నాయకులు మాజీమంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ అబ్దుల్‌అజీజ్‌ల ఆధ్వర్యంలో విజయవంతమైందన్నారు. రాష్ట్రంలో ఎంతోమంది నాయకులు పాదయాత్ర చేయడం ఒక ఎత్తు అయితే లోకేష్ పాదయాత్ర మరోఎత్తన్నారు. యువగళం పాదయాత్రలో అన్ని వర్గాలవారు, పారిశ్రామికవేత్తలు, యువత అందరూ యువ నాయకుడైన లోకేష్‌కు బ్రహ్మరథం పట్టారన్నారు. లోకేష్ ప్రారంభించిన యువగళం కుప్పం నుండి శ్రీకాకుళం వరకు అధికార పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు అనేక అవాకులు చవాకులు పేలి, ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా వాటన్నింటినీ అధికమిస్తూ ప్రజల మధ్యలో అధికార పార్టీ నేతల మాటలకు ధీటుగా సమాధానాలు ఇస్తూ ముందుకు సాగారన్నారు. ఈ సందర్భంగా ఈ జిల్లాలో పాదయాత్ర విజయవంతంగా ముందుకు సాగించిన ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్తకు వారు పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా కార్యదర్శి కనపర్తి గంగాధర్, ఊటుకూరు దత్తాత్రేయ, అస్లం, రసూల్, దేవరకొండ ప్రసాద్, ఇమ్రాన్, శేషు, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధమచికిత్స శిక్షకులకు గుర్తింపు పత్రాలు



**నెల్లూరు జూలై 15, ప్రభాతవార్త-వైద్యం** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, సెయింట్ జాన్ అంబులెన్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ ప్రొఫెషనల్ ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి శనివారం మద్రాసు బస్టాండు సమీపంలో ఉన్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖలో ఆ సంస్థ చైర్మన్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాలతో సెయింట్ జాన్ అంబులెన్స్ న్యూడిల్లీ వారి నుండి రెడ్‌క్రాస్ మేనేజ్‌మెంటు కమిటీ సభ్యుడు దాసరి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా వారికి గుర్తింపు పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా దాసరి మాట్లాడుతూ సమాజంలో ప్రతి నలుగురిలో ఒకరు తప్పనిసరిగా ప్రధమ చికిత్సను నేర్చుకోవడంతో అత్యవసర సమయాలైన గుండె, వడదెబ్బ, రోడ్డు, రైలు ప్రమాదాలు జరిగినప్పుడు గాయాలు, రక్తస్రావం, పాముకాటు, తేలుకాటు, పురుగుమందులు తాగినప్పుడు, నీటిలో మునిగినప్పుడు లాంటి వాటి నుండి తమను తాము కాపాడుకుంటూ ఇతరుల ప్రాణాలను సైతం కాపాడవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి మస్తానయ్య, సీనియర్ స్టేట్ కోఆర్డినేటర్ జివి రవికుమార్, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు రకాల వ్యాధుల నివారణకు శిక్షణ



**నెల్లూరు జూలై 15, ప్రభాతవార్త- వైద్యం** పలు రకాల వ్యాధుల నివా రణకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఆదేశాల మేరకు కోటమిట్ట పట్టణ ఆ రోగ్య కేంద్రంలో జిల్లాలోని యు పీహెచ్‌సీ వైద్యాధికారులకు శిక్షణా తరగతులను శనివారం నిర్వహిం చా రు. జిల్లాలోని వైద్యాధికారులకు ఎల క్ట్రానిక్ హెల్త్ రికార్డ్, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ అమలు, ఈ-సంజీవని, అసంక్రమణ వ్యాధుల నివారణ, మాతా శిశు ఆరోగ్య సేవలు, పిసి పిఎన్‌డిటీ యాక్ట్ పాఠ్యాం శాలపై సుశిక్షితులైన డిపిఎంఓ డాక్టర్ హరిశ్చంద్రసతీష్, డాక్టర్ సుధీర్‌కుమార్, జిల్లా కోఆర్డినేటర్ ఎన్‌సిడి, డిపిఓ రమేష్, డెమో బి శ్రీనివాసరావు, షైనీ వారికి శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ యుపిహెచ్‌సీ వైద్యాధికారులు ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలందించేందుకు ఎంతో దోహదపడుతుందని డాక్టర్ హరిశ్చంద్రసతీష్ తెలిపారు.

## జగనన్న సురక్ష పథకంలో ఉచితంగా ధృవీకరణ పత్రాలు పొందండి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 15, ప్రభాతవార్త** ప్రజా సమస్యలకు సంతృప్తికర స్థాయిలో పరిష్కారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన జగనన్న సురక్ష పథకంతో అర్హులందరికి సంక్షేమం సాధ్యమని, అవసరమైన ధృవీకరణ పత్రాలను ఉచితంగా పొందాలని నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. స్థానిక రూరల్ నియోజకవర్గం పరిధిలో 19,30వ డివిజన్‌లోని హరనాథపురం తదితర ప్రాంతాల్లోని సచివాలయాలు, నగర నియోజకవర్గం పరిధిలోని 7,48,49వ డివిజన్‌లోని స్టోన్ హౌస్ పేట, మూలాపేట, కోటమిట్ట, చిన్న బజార్ ప్రాంతాల్లోని సచివాలయాల్లో శనివారం ప్రారంభించిన జగనన్న సురక్ష పథకంలో భాగంగా కమీషనర్ పాల్గొని మంజూరు చేసిన టోకన్ల ఆధారంగా లబ్దిదారులకు వివిధ ధృవపత్రాలు అందజేశారు. అదే విధంగా జగనన్న సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసిన అన్ని కేంద్రాల్లో ఆధార్ అప్‌డేట్ సెంటర్, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నామని తెలిపారు. సచివాలయ శిబిరాల్లో ఏర్పాటు చేసిన స్పందన కౌంటర్, హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్ డెస్కుల ద్వారా అన్ని రకాల సేవలను అందిస్తున్నామని, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్లు(కుల, నివాస ధృవీకరణ పత్రాలు) ఆదాయ ధృవీకరణ పత్రం, జనన, మరణ ధృవీకరణ పరతాలు, ఆస్తి పన్ను, పేరు మార్పు చేర్పులు, వివాహ ధృవీకరణ పత్రం, ఫ్యామిలీ మెంబరు సర్టిఫికేట్లు, ఆధార్ కార్డులో మొబైల్ నెంబరు అప్‌డేట్, కొత్త రేషన్ కార్డు లేదా రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో కొంత మంది సభ్యుల పేర్లు తొలగింపు, చేర్పు లాంటి సేవలను అందించామని కమీషనర్ వివరించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్, అదనపు కమీషనర్, టీడీపీఆర్ఓ రెవెన్యూ సిబ్బంది, అన్ని విభాగాల అధికారులు, సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్తను విడిగా అందించి సహకరించండి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 15, ప్రభాతవార్త** నెల్లూరు నగర పాలక సంస్థ ప్రణాళికబద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టూ డోర్ చెత్త సేకరణలో వాహనాలకు తడి, పొడి చెత్తను విడివిడిగా అందించి మెరుగైన పారిశుధ్య, నిర్వహణకు సహకరించాలని కమీషనర్ వికాస్ మర్మత్ సూచించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా 5వ డివిజన్ జాకీర్ హుస్సేన్ నగర్, సత్యనారాయణపురం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను శనివారం ఉదయం 6.30గంటలకు పర్యవేక్షించారు. డివిజన్ పరిధిలో క్కుల సంచారం ఎక్కువగా ఉందన్న సమస్యపై స్థానికుల ఫిర్యాదును కమీషనర్ పరిశీలించారు. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అధికారులను కమీషనర్ ఆదేశించారు. కొన్ని వీధుల్లో చెత్తను రోడ్లపై వేయడాన్ని గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాలను శుభ్రం చేసి అక్కడ వ్యర్థాలు వేయకుండా సమీప ప్రజలకు అవగాహన పెంచాలని శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. స్థానికంగా ఉన్న దుకాణాల నిర్వాహకులతో మాట్లాడుతూ ప్రతి దుకాణం వద్ద డస్ట్‌బిన్‌లను నిర్వాహకులు తప్పనిసరిగా ఏర్పాటు చేసకోవాలని, వ్యర్థాలను డ్రైను కాలువల్లో వేయరాదని సూచించారు. ప్రతి దుకాణం బయట తడి, పొడి చెత్త సేకరణకు విధిగా డస్ట్‌బిన్‌లను తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. డస్ట్‌బిన్‌లను ప్రజలకు కనిపించేలా షాపుల ప్రాంగణాల్లో ఉంచి, ఖాతాదారులు తప్పనిసరిగా వినియోగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. షాపుల పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే షాపు నిర్వాహకునికి జరిమాన విధిస్తామని కమీషనర్ హెచ్చరించారు. వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగర వ్యాప్తంగా ఉన్న అన్ని డ్రైను కాలువల్లో పూడిక తీత పనులను క్రమం తప్పకుండా నిర్వ హిస్తూ, సీల్టు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా పర్యవేక్షించాలని అధికారులు, సచివాలయాల శానిటే షన్ కార్యదర్శులను కమీషనర్ ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్, నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి, సూపర్‌వైజర్లు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నెల్లూరులో నేడు కాపు భవన ప్రారంభం




**నెల్లూరు కార్పొరేషన్, జూలై 15, ప్రభాతవార్త** నెల్లూరు ఇరుకళ పరమేశ్వరి దేవస్థానం దగ్గర ప్రభుత్వం నిర్మించిన కాపు భవనాన్ని ఈనెల 16వ తేదీ ఆదివారం ఉదయం 10గంటలకు జలవనరుల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అంబటి రాంబాబు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా, ఆదాల ప్రభాకర్‌రెడ్డి సభాధ్యక్షులుగా పాల్గొంటారు. ఇంకా ఈ కార్యక్రమంలో బోర్డు ఆఫ్ కమ్యూనిటీ డవలప్‌మెంట్ చైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, నగర మేయర్ పొట్లూరి స్రవంతి, జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్, రాజ్య సభ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, అధికారులు పాల్గొంటారు.

## హైకోర్టు న్యాయవాది ముప్వలకు నివాళులర్పించిన కాటంరెడ్డి అభిమానులు



**కావలి రూరల్, జులై 15 ప్రభాతవార్త** హైకోర్టు న్యాయవాది, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముప్వల వెంకట నారాయణ పార్థీవదేహాన్ని మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి అభిమానులు శనివారం సందర్శించారు. ముప్వల మృతదేహంపై పూలమాలలు వుంచి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

**గ్రంధిని పరామర్శించిన విష్ణు అభిమానులు...**కావలి మాజీ మున్సిపల్, ఎయంసి చైర్మన్, పట్టణ టిడిపి అధ్యక్షులు, ఆర్యవైశ్య నేత గ్రంధి యానాదిశెట్టి సతీమణి గ్రంధి లక్ష్మికుమారి మృతి చెందడంతో వారి నివాసానికి మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి అభిమానులు వెళ్లారు. గ్రంధిని పరామర్శించారు.ఆమె మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.విష్ణు అభిమానులు కాంట్రాక్టర్ పాలవల్లి పద్మనాభరెడ్డి, బత్తల నాగేశ్వరరావు, దద్దాల ప్రభాకర్‌గౌడ్, కె.గోపీకృష్ణ, రమేష్‌నాయుడు, అప్పల కళ్యాణచక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## 4 సంవత్సరాలలో 2 లక్షల కోట్లతో సంక్షేమపథకాలు

### - ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి జులై 15 ప్రభాతవార్త** నాలుగు సంవత్సరాలలో 2 లక్షల కోట్లతో సంక్షేమపథకాలు మంజూరు చేసిన ఆదర్శ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ప్రశంసించారు. సచివాలయం 1 పరిధిలో 18,17 వార్డులకు ఇప్పటి వరకు 19 కోట్లు 19 లక్షల పైన సంక్షేమపథకాలకు నిధులు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఆగస్టులో 18,17 వార్డులలో గడగడపకు వస్తానని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసిన ఒ చరిత్ర అని ఆయన ప్రశంసించారు. జగనన్నసురక్ష ఒ అద్భుతమైన కార్యక్రమమని అన్నారు. 11 రకాల సర్టిఫికేట్లు ఉచితంగా సర్వే చేయించి ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఏ సర్టిఫికేటు తీసుకోవాలన్నా పెద్దఎత్తున లంచాలు కావాలి. కాని మా ప్రభుత్వం హయాంలో పార్టీలకు అతీతంగా సంక్షేమపథకాలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్యాను గుర్తుకి ఓటు వేయని వారికి కూడా సంక్షేమపథకాలు ఇస్తామని చెప్పిన గొప్ప ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రశంసించారు. గడపగడపకు ఇప్పటి వరకు 75 సచివాలయాలలో 85 వేల 5వందల 45 గడపలకు తిరిగినట్లు తెలిపారు. ప్రతి ఇంటికి ఎమ్మెల్యే వెళ్లి ప్రజల కష్టాలు తెలుసుకునే మహోత్తర కార్యక్రమం గడగడపకు కార్యక్రమం అని ఆయన ప్రశంసించారు. భారతదేశంలో ఇంత వరకు ఎవ్వరు ఇటువంటి కార్యక్రమం చేయలేదని ఆయన ప్రశంసించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పాడిపరిశ్రమ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, తహసిల్దారు సుధీర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, మున్సిఫల్ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, కౌన్సిలర్లు మోర్ల జయంతి, టౌన్ అధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, ఇప్పగుంట విజయబాస్కర్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, 17 వవార్డు ఇన్‌చార్జి గుంటూరు కామేశ్వరీ, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, షేక్ షకిలాబేగం, యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కంఠా అనంతమ్మ, యానాదిరెడ్డి, చీర్ల ప్రసాద్‌యాదవ్, మోర్ల మురళీ, మోర్ల భరత్, ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి, గుంటూరు వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ బెల్లం మల్లారెడ్డి, పఠాన్ నస్రీన్, కౌన్సిలర్ శ్రీదేవి, కౌన్సిలర్ నాగరాజు, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, డాక్టర్ అల్లాబక్ష, కోడూరు మధుసూదన్‌రెడ్డి, కావలి వెంకటేశ్వర్లు, బట్టా విల్సన్, బట్టాప్రవల్లిక, నాగసుబ్బారెడ్డి, ఎపిఎం లలితారెడ్డి, హౌసింగ్ ఏఇ పెంచలయ్య. సిఐ రామారావు, ఎస్ఐ వీర ప్రతాప్, సచివాలయ సిబ్బంది, వాలింటరీలు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటికి ఎంపికైన పాతబిట్రగుంట హైస్కూలు విద్యార్థులు



**బిట్రగుంట, జులై 15 ప్రభాతవార్త** బోగోలు మండలం పాతబిట్రగుంటలోని వంటేరు చినబాబుల్‌రెడ్డి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల మెరిట్ ఆధారంగా తమ పాఠశాల నుండి ఐదు మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.కనకరావు తెలిపారు. విద్యార్థులు హేమంత్‌కుమార్, ఎ.మదన్‌మోహన్, శరత్ చంద్రలు నూజివీడు ట్రిపుల్ ఐటికి, ఎ.ప్రణతి పులివెందుల ట్రిపుల్ ఐటికి, కె.రుచిత ఒంగోలు ట్రిపుల్ ఐటిలో ప్రవేశం కల్గినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రావి శీనయ్య, ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థులనుఅభినందించారు.,

## జగనన్న సురక్షతో ప్రజాసమస్యలు పరిష్కారం



**సైదాపురం జులై 15 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష సర్వే కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు సత్వర పరిష్కారం అవుతున్నాయని ఎండిపిఒ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని లింగసముద్రం, సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం నిర్వహించారు. గత ఏడు రోజులుగా లింగసముద్రం సచివాలయం పరిధిలోని తిప్పిరెడ్డిపల్లి, రాగన రామాపురం, పంచాయితీలలో జగనన్న సురక్ష సర్వే నిర్వహించి ప్రజలకు అవసరమైన సేవలకు సంబంధించి అభ్యర్థనలను రిజిష్టర్ చేసుకొని వారికి ఉచితంగా ప్రజా ప్రతినిధుల సమక్షంలో ధృవీకరణ పత్రాలు అందించారు. ఈకార్య క్రమంలో ఏఒ పురుషోత్తమ్ శివకుమార్, డిప్యూటి తహసిల్దారు అనురాధ, లింగసముద్రం సచివాలయం ప్రత్యేకాధికారి, ఎఇ పిఆర్ దయాళ్, గ్రామ సర్పంచ్‌లు వై వరప్రసాద్‌రాజు, పి శీనయ్య, వి నరసమ్మ, జడ్‌పిటిసి సభ్యులు చిత్తలూరు పోలయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ నుండి సస్పెండ్ అయిన వారితో సంబంధాలు పెట్టుకుంటే క్రమశిక్షణా చర్యలు

**బిట్రగుంట, జులై 15 ప్రభాతవార్త** వైఎస్ఆర్‌సిపిలో ఇటీవల పార్టీ నుండి సస్పెండ్ అయిన వ్యక్తితో బోగోలు మండల నేతలు, ప్రజాప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాలకు విరుద్ధంగా ఆయనతో కలిసి పనిచేసినా, తప్పుడు ప్రచారాలు చేసినా అటువంటి వారిపై పార్టీ అధిష్టానవర్గానికి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని మండల వైసిపి కార్యాలయం ప్రతికా ప్రకటనలో హెచ్చరించింది.

## జగనన్న సర్వేతో ప్రజలకు మెరుగైన సేవలు



**సైదాపురం జులై 15 ప్రభాతవార్త** ప్రభుత్వ ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష సర్వే ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించండం జరుగుతుందని ఎన్ శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని మరలపూడి సచివాలయం కార్యాలయం పరిధిలో జగనన్న సురక్ష సర్వే కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలింటరీలు సర్వేనిర్వహించి ప్రజలకు అవసరమైన సేవలను రిజిష్టర్ చేసుకొని వారికి ప్రజాప్రతినిదుల సమక్షంలో అధికారులు ధృవీకరణ పత్రాలు అందించారు. గ్రామ సర్పంచ్ మోమిడి రమణయ్య, వైసిపినాయకులు ప్రబాకర్‌రెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ధనమ్మ, పంచాయితీ కార్యదర్శి పోలయ్య, ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈక్రాప్ వలన రైతులకు అనేక ఉపయోగాలు



**కోవూరు జులై 15 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే ప్రతి రైతు తాము సాగు చేసిన పంటల వివరాలను ఈ క్రాప్‌లో నమోదు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరులోని కార్యాలయంలో శనివారం ఆమె మాట్లాడుతూ ఈ క్రాప్ నమోదు చేసుకోవడం వలన ప్రకృతి వైపరీత్యాలు గానీ ఇతరత్రా కారణాల మూలంగా పంట నష్టాలు సంబవిస్తే దానికి సంబంధించి నష్టపరిహారం పొందేందుకు ఈ క్రాప్ నమోదు తప్పనిసరి అన్నారు. దీంతో పాటు ఈ కేవైసీ కూడా రైతులు నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. కోవూరు వ్యవసాయ శాఖ సబ్‌డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి ఈ సీజన్‌కు 40286 ఎకరాలు సాగులో ఉందని, ఇప్పటివరకు 2750 ఎకరాలకు ఈ క్రాప్ నమోదు చేయడం జరిగిందన్నారు. రైతులు త్వరితగతిన ఈక్రాప్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో ధృవీకరణ పత్రాలు పంపిణీ



**బిట్రగుంట, జులై 15 ప్రభాతవార్త** బోగోలు మండలంలో శనివారం కోవూరుపల్లి, ఉమామహేశ్వపురం గ్రామాలలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్, ఇవోపిఆర్‌డి శ్రీదేవి, వైసిపి నేతలు పాల్గొని ప్రజలకు అవసరమైన సుమారు 950 ధృవీకరణ ప్రతాలు పంపిణీ చేశారు. అలాగే ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో నాగులవరం, తదితర గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు, వైసిపి నేతలు పాల్గొని కార్యక్రమ విశిష్టతను తెలియజేసి ప్రజలకు అవసరమైన ధృవీకరణ పత్రాలు అందజేశారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు ప్రధానం



**మర్రిపాడు, జులై15ప్రభాతవార్త:** మండలంలోని చుంచులూరు ఉన్నత పాఠశాల లో గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో మొదటి మూడు స్థానాలు సాధించిన నవ్యశ్రీ, ఆకాష్, చంద్రికలకు, కీ.శే.వేమన ఓబయ్య, జయరత్నమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు శ్యాంప్రసాద్, సురేష్, కిషోర్‌లు 10వేలు, 7వేలు, 5వేల రూపాయల వంతున నగదు బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి విద్యార్థులను ప్రోత్సహించడం శుభపరిణామమన్నారు. నగదు ప్రోత్సాహకాలు అందజేసిన వేమన కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పదని, చదువులో ముందంజలో ఉండే విద్యార్థులకు సహకారం అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని, పాఠశాల అభివృద్ధికి తమ సహాయ సభకారాలు అందిస్తామన్నారు. విశ్రాంత ఎంఇఒ జొన్నా సత్యనారాయణ, ఇరుకుమాటి మురళీధర్‌రావ్, పెనుమాదు వెంకటరత్నం, వేమన విజయరాఘవులు, వేమన మురళి, వేమన బాలాజీ, వినాయకరెడ్డి, కలిశెట్టిరాజేంద్రకుమార్, కర్రావుల రమణయ్య, కొండ్రెడ్డి నరసారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివక్ష లేని ప్రజా పరిపాలన



**వింజమూరు, జులై15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు కులం, మతం, ప్రాంతం , పార్టీలను చూడకుండా వివక్షలేని సుపరిపాలనను ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్నారని జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఊటుకూరు గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ రొడ్డా వెంగమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హత ఒక్కటే ప్రామాణికంగా రాష్ట్రంలోని 99శాతం కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజల పరిస్థితి ఎంతో దారుణంగా ఉండేదన్నారు. జన్మభూమి కమిటీలతో పార్టీల పేరుతో ప్రజలను సంక్షేమ పథకాలకు దూరం చేశారన్నారు. నేడు అటువంటి పరిస్థితి లేదన్నారు. అనంతరం సర్పంచ్ రొడ్డా వెంగమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మానిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించి ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాడన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ధైర్యంగా ప్రజల వద్దకు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఓట్లు అడిగేందుకు వెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఇంటిని సందర్శించి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది వారికి అవసరమైన కుల, ఆదాయ, వివాహ మొదలైన ధృవీకరణ పత్రాలను గుర్తించి వారికి అందజేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ రాజేష్‌బాబు, ఎంఇఒ మధుసూధన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, స్థానిక ఎంపిటిసి సభ్యులు గవ్వల మల్లిఖార్జున, ట్రాన్స్‌కోఎఇ శ్రీనివాసరావ్, మాజీ ఎంపిటిసి సభ్యులు రొడ్డా కొండయ్య, పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసరావ్, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

## యువత పెడదారిన పయనించవద్దు

### మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు



**కోవూరు జులై 15 ప్రభాతవార్త :** : రాత్రి వేళల్లో రహదారిపై మద్యం సేవించి వాహనాలు నడిపే వాహన చోదకులపై శాఖ పరంగా కఠినచర్యలు తప్పవనికోవూరు సీఐ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సర్కిల్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సర్కిల్ పరిధిలో మద్యం సేవించి వా హనాలు నడిపేవారిపై ప్రత్యేక దృష్టిసారించి గుర్తించి వారిపై కేసులు కూడా నమోదు చేస్తున్నామన్నారు. మద్యం సేవించి రాత్రి వేళలో వాహనాలు నడిపితే అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అదే విధంగా బహిరంగ ప్రదేశాల్లోమద్యం సేవించి వారిపై కూడా శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. . గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు తిరుగుతుంటే అటువంటి వారి సమాచారాన్ని సమీపంలో ఉన్న పోలీస్‌స్టేసన్‌కు చేరవేయాలన్నారు

## సిఎంఎ-సిఏటి ఫలితాల్లో రావూస్ విద్యార్థుల విజయదుంధుబి

### -జాతీయస్థాయిలో ప్రధమ ర్యాంకులు కైవశం



**నెల్లూరు, జులై15 ప్రభాతవార్త-విద్య** సిఎంఏ-సిఏటి ఫలితాల్లో నగరంలోని స్థానిక రావూస్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి విజయదుంధుబి మోగించారు. జాతీయస్థాయిలో నిర్వహించే ఈ పరీక్షల్లో ప్రధమ, ద్వితీయ, తృతీయ, నాల్గవ స్థానాలను కైవశం చేసుకుని చరిత్ర సృష్టించారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినంద కార్యక్రమాని న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రావూస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై.కోటేశ్వరారవు, డైరెక్టర్ వై.శివసంకేత్‌లు మాట్లాడుతు తమ విద్యార్థులు బి.పవిత్ర 189 మార్కులతో ఆల్ఇండియాలో ప్రధమస్థానాన్ని కైవశం చేసుకోవటం జరిగిందన్నారు. అలాగే సిహెచ్.మనోజ్188 మార్కులు, ఎస్‌కె.జువేరియా 188 మార్కులతో ద్వితీయ స్థానం, డి.చెంచు వర్షిత్‌కుమార్ 187 మార్కులతో తృతీయస్థానం దక్కించుకున్నారన్నారు. అలాగే జివిఎల్.హేమాంజలి 187 మారు ్కలతో నాల్గవ స్థానాన్ని దక్కించుకుని సత్తా చాటారని తెలిపారు. తమ విద్యాసంస్థల్లో ముఖ్యమంగా సిఎంఎ, సిఏ క్యాట్ ప్రోగ్రామ్స్‌లో తమకు జాతీయస్థాయిలో ప్రథమర్యాంకులు రావటం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోటం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరింత ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తమ విద్యాసంస్థలు ఎల్లవేళలా కృషిచేస్తాయని, ప్రస్తుతం ర్యాంకులు సాధించిన విద్యార్థులు మరింత ఉన్నత స్దితికి చేరాలని కోరారు. అనంతరం ర్యాంకులు సాదించిన విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. సిఈఓ ఎన్.శివారెడ్డి, ప్రిన్సిపాల్ అర్జున్, అకడమిక్ కోఆర్టినేటర్ విక్రమ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష అద్భుత కార్యక్రమం



**కోవూరు జులై 15 ప్రభాతవార్త :** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ది చేకూర్చాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మంచి పాలన అందిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ సచివాలయం-3లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్లు, గృహ సారధులు, సచివాలయ ఉద్యోగులు ప్రత్యేకంగా సమన్వయం చేసుకుని అర్హులందరినీ గుర్తించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు వారికి అందిచేలా కృషి చేస్తున్నారన్నారు. ప్రజల వద్దకే పాలన ఉంచాలన్న మంచి ఆశయంతో ముఖ్యమంత్రి సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు. కేవలం రోజుల వ్యవధిలోనే 11 రకాల సర్టిఫికేట్లను ప్రభుత్వ అధికారులే ప్రజల వద్దకే వెళ్లి వాటిని అందజేయడం జరుగుతుందన్నారు. గతంలో సర్టిఫికేట్ల కోసం లబ్దిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితిఉండేదన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు లబ్ది పొందాలంటే మధ్యవర్తులు గానీ, జన్మభూమి కమిటీలు గానీ సంప్రదించాల్సిన పరిస్థితి ఉండేది. ప్రస్తుతం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ అవుతున్నాయన్నారు. కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వలంటీర్లు చేసిన సేవలు నిరుపమానం అన్నారు. అటువంటి వారిని జనసేన నేత పవన్ కళ్యాణన అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. గతంలో పింఛన్ల కోసం పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి. ప్రస్తుత జగన్ పాలనలో 1వ తేది వేకువజామునే ఇంటి తలుపులు తట్టి మరీ పింఛన్లు అందిస్తున్నారన్నారు. వలంటీర్లను మిగతా రాష్ట్రాల వారు ప్రశంసిస్తుంటే కేవలం పవన్ కళ్యాణ్ మాత్రమే విమర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వలంటీర్లకు పవన్ కళ్యాణ్ బేషరుతుగా క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, పడుగుపాడు సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి, డీఎల్‌డీపీ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ అహ్మద్, జలజీవన్ మిషన్ డైరెక్టర్ రాఖీ, ఎంపీటీసీ సభ్యులు పర్వీన్, మండల సచివాలయ కన్వీనర్ కె. ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

## పెన్నా నదిలో మట్టి మాఫియా

### - పట్టించుకోని అధికారులు



**కోవూరు జులై 15 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గం పరిధిలోని పోతిరెడ్డిపాలెం పెన్నానది పరివాహక ప్రాంతంలో గత సంవత్సరాలుగా పేద ప్రజలు ఆకుకూరలు పండించి బతుకు జీవనం సాగిస్తున్నారని, అర్ధరాత్రి వేళల్లో మట్టి మాఫియా తమ ఇష్టానుసారంగా మట్టి తోలడంతో వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గండవరపు శేషయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం అక్రమ మట్టి తవ్వకాలు జరిగిన పెన్నానది పరివాహక ప్రాంతాలను ఆ ప్రాంత ప్రజలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్ధరాత్రి వేళ అధికార వైసీపీ నాయకుల అండతో పెన్నా నది పొర్లుకట్టను ఆనుకుని ఉన్న మట్టిని యథేచ్ఛగా తవ్వేస్తున్నారన్నారు. గతంలో కూడా ఇదే మాదిరిగా చేయడంతో ఇటీవల పెన్నానదికి వచ్చిన వరదల కారణంగా పోతిరెడ్డిపాలెం, పడుగుపాడు, కోవూరు ప్రాంతాలు నీట మునిగాయన్నారు. మళ్లీ మరోసారి పెన్నానదికి వరదలు వస్తే మరోసారి ఈ ప్రాంతాలు నీట మునిగే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా అక్రమ మట్టి మాఫియా విషయంలో జిల్లా అధికారులు స్పందించి దీనిని అరికట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పెద్దన్న, బుజ్జయ్య, మోహన్, మణివర్మ, మస్తానయ్య, లీలమ్మ, రత్నమ్మ, బాషా, వెంకయ్య, తదితరులు ఉన్నారు.

## రేషన్ పంపిణీలో నిర్లక్ష్యం తగదు



**కోవూరు జులై 15 ప్రభాతవార్త :** రేషన్‌కార్డు దారులకు ఎండీయూ వాహనాల ద్వారా బియ్యం, తదితర వస్తువులు పంపిణీ చేసే విషయంలో అలసత్వం లేకుండా సకాలంలో పంపిణీ చేసేలా దృష్టి పెట్టాలని సీఎస్‌డీటీ బాల కోటమ్మ అన్నారు. కోవూరులోని మందబయలు సెంటర్‌లో శనివారం జరుగుతున్న రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన తేదీల్లోనే సరుకులు పంపిణీ చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చూపరాదని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## ఓటర్ల వెరిఫికేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలి



**కావలి, జులై 15 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని చేపట్టిన ఓటర్ల వెరిఫికేషన్‌ను త్వరితగతిన పూర్తి చే యాలని టిడిపి కావలి నియోజకవర్గ పరి శీలకులు బొమ్మి సురేంద్ర, నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడులు తెలిపారు. కావలి టిడిపి కార్యాలయంలో శనివారం మాలేపాటి ఆధ్వర్యంలో కావలి పట్టణ క్లస్టర్ ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ నెల 21వ తేది నుండి జరగనున్న ఎలక్టోరల్ రివిజన్‌పై సన్నాహక అంశాలపై చర్చించారు. బూత్‌లెవల్‌లో ఓటర్ల ప్రక్రియపై పనిచేయని కన్వీనర్లను తొలగించి నూతన బూత్‌లెవల్ కన్వీనర్లను ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఓటర్ల వెరిఫికేషన్‌ను త్వరితగతిన పూర్తి చేసి దొంగ ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలన్నారు. అనంతరం ఆర్‌టిఎస్ పార్లమెంట్ కోఆర్డినేటర్ గొట్టిపాటి మనోరమ, హౌస్ మ్యాపింగ్ కోఆర్డినేటర్ చిట్టాబత్తిన కార్తీక్‌లు ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో నిర్వహించారు. ఈ సమావేశాలలో టిడిపి నేతలు గుత్తికొండ కిషోర్‌బాబు, బొట్లగుంట శ్రీహరినాయుడు, ఆత్మకూరు నాగరాజు, కుందుర్తి కిరణ్, శానం హరి, తదితర నేతలు పాల్గొన్నారు.

## సంగం తహసిల్దారు కార్యాలయంలో బిఎల్‌ఒలతో సమావేశం



**సంగం జులై 15 ప్రభాతవార్త**సంగం తహసిల్దారు కార్యాలయంలో బిఎల్‌ఒలతో డిప్యూటి తహసిల్దారు ప్రవీణ్, అశోక్ సమావేశం నిర్వహించారు. ఈనెల 21 నుండి ఇంటింట ఓటర్ సర్వే నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండేలా నమోదు కార్యక్రమం చేపట్టాలని అన్నారు. అంతేకాక ఇంటింట ఓటర్ సర్వేలో మృతులు, రెండుసార్లు నమోదు అయిన ఓటర్లను తొలగించాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

## నేడు వలేటివారిపాలెంలో లోకేష్ పర్యటన



**వలేటివారిపాలెం జూలై 15, ప్రభాతవార్త** వలేటివారి పాలెంలో ఆదివారం సాయంత్రం 4గ॥లకు జరుగు యువగళం పాద యాత్ర బహిరంగసభను జయప్రదం చేయాలని టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు యువనేత ఇంటూరి రాజేష్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్రప్రజల ఉజ్వల భవిష్య త్‌కు భరోసా కల్పించు నిమిత్తం ఆయన గ్రామగ్రామాన పర్యటిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే రాష్ట్రవ్యాపితంగా 2039.4కి.మీ దూరం పాదయాత్ర చేస్తే ప్రజలతో మమేకమై జగన్ పాలన వలన కలిగే ప్రజల కష్టనష్టాలను వివరిస్తున్నట్లు రాజేష్ తెలిపారు.ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఇందులో బాగంగా వలేటివారిపాలెంలో జరగు బహిరంగసభను జయప్రదం చేయాలని కోరారు.రానున్న కాలంలో తెదేపాకు అధికారం ఖాయమన్నారు. ఈ నేపద్యంలో మన సమస్యల పరి ష్కారానికి వచ్చిన తెదేపా యువనాయకులు నారా లోకేష్‌కు ప్రజలు తమ సమస్యలను వివరించాలన్నారు.రాష్టంలో జరుగుతున్న అరాచకపాలనకు చరమగీతం పాడాలని సూచించారు. ఇందుకు తెదేపానే చక్కని ప్లాట్‌పాం అని వివరించారు.గౌరవ లోకేష్ పర్యటనను కందుకూరు ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతమైన కందుకూరు స్వాతంత్ర్యము వచ్చినప్పటినుంచి అభివృద్ధిలో ఎదుగూ బొదుగూ లేదన్నారు.కందుకూరుకు గల డివిజన్ హోదాను సైతం జగన్ ప్రభుత్వంరద్దుచేయడం ఈ ప్రాంత ప్రజలకు తీవ్రని అన్యాయం జరిగిందన్నారు.15కి.మీ దూరంలో గల సింగరాయకొండ జాతీయ రహదారి ఎన్‌హెచ్-16కి సరియైన రోడ్డుసౌకర్యం ప్రయాణికులు నానా అవస్దల పడుతున్నట్లు తెలిపారు.ఏళ్ల తరబడి ఈ సమస్యను పరిష్కరించడంలో పాలకులు విఫలమైనట్లు తెలిపారు,ప్రధానంగా కందుకూరు పట్టణంలో రోడ్డు విస్తరణ,డివైడర్లు,డ్రైనేజి,బైపాస్ రోడ్డు, సీసీరోడ్డు సౌకర్యం ఆశించినరీతిలో లేక ప్రజలు ఆవేదన చెందుతున్నట్లు తెలిపారు.అదే విధంగా పలు గ్రామాలకు లింకు రోడ్లు సౌకర్యం, సాగునీరు సౌకర్యం లేదన్నారు.ప్రధానంగా ఇటీవల జిల్లాల విభజనలో జరిగిన అన్యాయాన్ని లోకేష్‌కు వివరించాలని సూచించారు.ఈ సమస్యల పరిష్కారానికి తెదేపా అధికారం రావాల్సి ఉందన్నారు.ఈ నేపద్యంలో లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయాలని రాజేష్ ప్రజలకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు శ్రీహరి,సింహాద్రి తదతరులు పాల్గొన్నారు.




## కందుకూరు నియోజకవర్గంలోకి ప్రవేశించిన



## యువగళం పాదయాత్ర

**కందుకూరు/వలేటివారిపాలెం**: జూలై 15, ప్రభాతవార్త: తెదేపా జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర శనివారం సాయంత్రం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. లింగసముద్రం మండలం రాళ్లపాడు ప్రాజెక్టు సమీపంలోని కొత్తపేట వద్ద ప్రజలు యువనాయకుడికి అపూర్వ స్వాగతం పలికారు.కందుకూరు తెదేపా ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఘనంగా స్వాగతం పలికారు.ఉమ్మడి ప్రకాశం నేతలు బారీగాస్వాగ తించారు.సీనియర్‌నేతలు దివి శివరామ్,పోతుల రామారావు,ఇంటూరి రాజేష్, దామచర్ల జనార్ధన్,నూకసాని బాలాజి,గొట్టిపాటి రవి, ఎం.ఎం కొండయ్య,ముత్తమల అశోక్‌రెడ్డి, బిఎన్ విజయకుమార్ తదితరులు నాయకులు లోకేష్‌ను సాదరంగా ఆహ్వానించారు.బారీగా జనం తరలి వచ్చారు. దారిపొడువునా కటౌట్లు, ప్లెక్సీలు,స్వాగత ద్వారాలు ఏర్పాటుచేశారు. బాణాసంచాలు, గజమాలలు,మంగళవాయిద్యాలు, డప్పువాయిద్యాలతో ప్రజలు నీరాజనలు పలికారు.చీమలపెంట గ్రామస్తులు లోకేష్‌ను కలిసి రాళ్లపాడు ఎడమకాలువ పొడిగించాలన్నారు. తద్వారా 10గ్రామాలకు సాగునీటి సౌకర్యం కలుగుతుందతన్నారు. అదికారంలోకి వచ్చిన వెంటనే తగిన చర్యలు తీసుకుంటానన్నారు. చుండి, పోలినే నిచెరువు, వలేటివారిపాలెం తదితర గ్రామాల టీడీపీ కార్యకర్తలు పలు వాహనాలలో తరలివెళ్లి పాద యాత్రకు సంఘీబావం తెలిపారు.మండల పార్టీఅధ్యక్షుడు మాదాల లక్ష్మీనర సింహం, మండల కోశాధికారి చెరువుపల్లి సాంబయ్య, పోలినేనిచెరువు పార్టీ అధ్యక్షుడు శనివారం మాల్యాద్రిరెడ్డి, కూనిపాలెం సర్పంచ్ నవులూరి రాజా రమేష,సీనియర్‌నేతలు తాటికొండ వెంకటరమణయ్య, చెంచునాయుడు తదితరుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల తెదేపాకార్యకర్తలు బారీగాతరలి వెళ్లారు.






**నెల్లూరు క్రైమ్, జూలై 15, ప్రభాతవార్త** పెండింగ్ కేసులను త్వరిగతిన చేధించాలని, దర్యాప్తును వేగవంతం చేయాలని గుంటూరు రేంజి ఐజీ పాలరాజు పోలీసు అధికారులను ఆదేశించారు. నెల్లూరు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ పోలీసు అధికారులతో, సీఐలతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రౌడీ షీట్స్, గంజాయి కేసులు, దర్యాప్తు పెండింగ్ గ్రేవ్, ఫోక్సో కేసులు, దిశ స్టేషన్‌లో పెండింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాలు మొదలైన అంశాల గురించి గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ ఫిర్యాదుదారులతో ఓపికగా, మర్యాదగా నడుచుకోవాలని, నిర్లక్ష్యం లేకుండా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, హత్య అత్యాచారం, గ్యాంగ్ రేప్, గంజాయి, ఫోక్సో కేసులలో ముద్దాయిలపై షీట్స్ ఓపెన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. షీటర్స్ అందరికి తప్పకుండా కౌన్సెలింగ్ ఇవ్వాలని, నిఘా పెట్టాలని, గంజాయి నిరోధానికి తగు చర్యలు తీసుకోవాలని, గంజాయి రవాణా, అమ్మేవారిని, తాగే వారిని కట్టడి చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఎన్‌డీపీఎస్ కేసుల్లో అరెస్టు అయి బెయిల్‌పై వచ్చిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. పెండింగ్ గ్రేవ్ కేసులలో టాప్ 5 స్టేషన్స్ తెలుసుకొని, తగిన సూచనలు చేసి, మూలాలు కొనుగొని దర్యాప్తు వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలోని రోడ్డు ప్రమాదాలలో టాప్ 5 స్టేషన్స్, వాటికి కారణాలు తెలుసుకొని, నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని, బ్లాక్ స్పాట్‌లలో సైన్ బోర్డులు, ఇసుక డ్రమ్ములు, లైటింగ్ సత్వరమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే సమయం, ప్రాంతాలను విశేషించి తగు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో నమోదైన పెండింగ్ కేసులు, గంజాయి పెడ్లర్స్, రౌడీ షీటర్స్ వివరాలను సబ్ డివిజన్ ప్రకారం వివరించి, పెండింగ్ కేసులు తగ్గించుటకు అధికారులతో సమీక్షలు నిర్వహించి తీసుకుంటున్న ప్రణాళికలు, ముందస్తు చర్యలను జిల్లా ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ హిమవతి, తదితరులు పాల్గొన్నారు.







## ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్న వైకాపాను గద్దె దింపుదాం



**నెల్లూరు,జులై15 ప్రభాతవార్త-విద్య** ప్రజలపై మోయలేని భారాలు మెపుతున్న వైకాపాను రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడించి ఇంటికి సాగనంపుదామని జనసేన పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు పిలుపునిచ్చారు. జనంకోసం జనసేన కార్యక్రమంలో భాగంగా శనివారం నగరంలోని స్థానిక 42వ డివిజన్ మనుమసిద్ది నగర్‌లో ఆన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా సుజయ్‌బాబు మాట్లాడుతు వైకపాఅ ప్రభుత్వంతో సామాన్య , మద్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనవసరపు సంక్షేమాన్ని ప్రజలపై రుద్దతూ రాష్ట్ర ఖజానాను ఖాళీ చేశారని దుయ్యట్టారు. ఈ అప్పులను నివారించేందుకు రాష్ట్రంలో ఇష్టమెచ్చిన రీతిలో టాక్సులు పెంచారన్నారు.

దీంతో పెట్రోల్,డీజిల్, గ్యాస్, నిత్యావసరాలు, రిజిస్ట్రేషన్స్, పను న్నులు, విద్యుత్ చార్జీలు పెరిగి ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అసమర్ధ పాలన వల్లనే రాష్ట్రంలో ఇటువంటి పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తంచేశారు. రానున్న ఎని న్నికల్లో వైకాపాను ఓడించాలని, తమ అధినేత పవన్‌కళ్యాణ్‌ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయుకలు కంతర్, అజయ్, శ్రీకాంత్, అలేక్, అనుదీప్, కరీం, తస్మల్, తదితరులు పాల్గొన్నారు.